# తగ్గని జోరు.. అదే హుషారు

- బీఆర్ఎస్‌లో భారీగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్లటౌన్ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

జడ్చర్లటౌన్, నవంబర్ 16 : జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఎదురులేదు.. నిరంతరం చేరికలతో బీఆర్ఎస్ జోరు కొనసాగుతున్నది. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారనే భరోసాతో ఇతర పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు నిమ్మబావిగడ్డ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకుడు రాజుతోపాటు 20మంది కార్యకర్తలు గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. అలాగే ఖానాపూర్ గ్రామ పరిధిలోని సోమ్లానాయక్‌తండా మాజీ వార్డుసభ్యుడు మంజూనాయక్, తరుణ్, తులసీరాం, హన్మనాయక్‌తోపాటు 20మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా మిడ్జిల్ మండలం వెలుగొమ్ముల గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి సొంత గ్రామమైన రంగారెడ్డిగూడలో 20మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు వే సి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుకావాలంటే సీ ఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని గుర్తించి ఇ తర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. 9ఏండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షే మ పథకాలు అందుతాయని ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రతి కార్యకర్త బాధ్య త తీసుకోవాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు మంచి గుర్తింపు ఉం టుందని ఎమ్మెల్యే చెప్పారు.

## రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 16 : బీఆర్ఎస్ ప్రభుత్వం 9ఏండ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చూసే చాలా మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డిగూడకు చెందిన 30మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగమగూడకు చెందిన 20 మంది ఎంపీటీసీ అభిమన్యురెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బాలానగర్ మండలం మోతీఘణపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లేశ్‌తోపాటు 30 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేసే పా ర్టీని గెలిపిస్తే మన బతుకులు బాగుంటాయాని పే ర్కొన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ పా ర్టీ నాయకులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్ నాయక్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు.



రాజాపూర్ : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ చేరిన ఆయా పార్టీల నాయకులు

## నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 16 : నవాబ్‌పేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మత్స్య సహకార సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్ల రాజేశ్ గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోట్ల రాజేశ్‌తోపాటు ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి గున్నాల మణికంఠ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సింహులు, వైస్‌ఎంపీపీ సంతోష్‌రెడ్డి, సర్పంచులు గోపాల్‌గౌడ్, యాదయ్యాయాదవ్, మాజీ ఎంపీపీ శీనయ్య, నాయకుడు రాంప్రసాద్ పాల్గొన్నారు.



బాలానగర్ : ఉడిత్యాలలో మాట్లాడుతున్న స్వరూణ్ రెడ్డి

# లక్ష్మారెడ్డిని మరోసారి దీవించండి

- ఎమ్మెల్యే తనయుడు స్వరూణ్ బాబు

బాలానగర్, నవంబర్ 16 : జడ్చర్ల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని మరోసారి దీవించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరూణ్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని ఉడిత్యాల, గుండేడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో యువకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టోలో ఉన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. అంతకుముందు ఉడిత్యాలలో ఓ హోటల్ వద్దకు వెళ్లి నూడిల్స్ వేస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా మండలంలోని తిరుమలగిరిలో ఎంపీటీసీ అభిమాన్యురెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు జగన్‌నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## కలిసికట్టుగా పనిచేద్దాం

బాలానగర్, నవంబర్ 16 : కార్యకర్తలు తండాల్లో సమన్వయం, సమిష్టి కృషితో పని చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండలంలోని పోచమ్మగడ్డతండా గ్రామ పంచాయతీలో వెంకట్రాములుతండా, బయన్నగడ్డతండా, బనవత్‌తండాల్లో బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రవిజాదవ్‌తో కలిసి గురువారం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రతి తండాలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. ఎన్నికల దృష్ట్యా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోపై ప్రజలకు వివరించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు చంద్రమౌళి, రామస్వామి, వెంకట్రాములుగౌడ్, శ్రీనివాసులుగౌడ్, అమృనాయక్, రమేశ్, నరేశ్‌నాయక్ పాల్గొన్నారు.

# గడపగడపకూ గులాబీ సేన

- నియోజకవర్గంలో హోరెత్తుతున్న బీఆర్ఎస్ నాయకుల ప్రచారం
- పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తిరెడ్డి



జడ్చర్ల టౌన్ : మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కూతురు స్ఫూర్తిరెడ్డి

జడ్చర్లటౌన్/జడ్చర్ల, నవంబర్ 16 : సీఎం కేసీఆర్‌తోనే పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ఓటర్లను కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలోని 18వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి కూతురు స్ఫూర్తి ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ వార్డు ప్రజలతో కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టిఫిన్‌బండిలో దోశ వేసి, టైలరింగ్ షాప్‌లో మిషన్‌పై టైలరింగ్ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి జడ్చర్ల ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా జడ్చర్ల మండలం మర్రిచెట్టుతండా, కిష్టంపల్లి, గొల్లపల్లి, ఈర్లపల్లి, పోలేపల్లి, కుర్వగడ్డపల్లి, మాచారం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టాలి

బాలానగర్, నవంబర్ 16 : జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఉడిత్యాలలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా గౌతాపూర్‌లో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ మండలాధ్యక్షుడు బాలూనాయక్, ఊటుకుంటతండాలో సింగిల్ విండో డైరెక్టర్ మంజూనాయక్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌నాయక్, సర్పంచులు ఖలీల్, రమేశ్, నాయకులు నర్సింగ్‌రావు, సాయిలు, శ్రీనివాసులు, లింగంయాదవ్, నరేందర్ ఉన్నారు.

## మిడ్జిల్/ఊర్కొండలో..

మిడ్జిల్/ఊర్కొండ, నవంబర్ 16 : మండల కేంద్రంతోపాటు బోయిన్‌పల్లి, వేముల, మసిగుండ్లపల్లి, కొత్తపల్లి, రాణిపేట, చిల్వేర్, వాడ్యాల్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. అదేవిధంగా ఊర్కొండ మండలంలోని ఊర్కొండ పేట, గుడిగానిపల్లి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, తిరుపతి, నర్సింహ, భీమ్‌రాజు, బంగారు, సురేశ్, గోపాల్, రమేశ్, రాజు, ఆంజనేయులు, శివకుమార్, జగన్‌గౌడ్, పవన్, యాదయ్య, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, ముత్యాలు, మాజీసర్పంచ్ కృష్ణగౌడ్, గిరి, రాజేశ్, ఉన్నారు.

## నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 16 : మండలంలోని రుద్రారం, శ్యామగడ్డతండా, యన్మన్‌గండ్ల గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు లలితమ్మ, లక్ష్మమ్మ, జయమ్మ, నాయకులు రాంప్రసాద్, కృష్ణగౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, రవి, హన్మంతు, రఘువీర్, హన్మంతునాయక్, ఆశన్న, వెంకటయ్య పాల్గొన్నారు.



జడ్చర్ల : మర్రిచెట్టు తండాలో ప్రచారం చేస్తున్న నాయకులు



మిడ్జిల్ : మసిగుండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



నవాబ్‌పేట : రుద్రారంలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఊర్కొండ పేటలో..